Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

# డీనా మెర్రియమ్ 'సీతాయణం'లో సీత పాత్ర - విశ్లేషణ

**డా.జి. వెంకటలక్ష్మి**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ తెలుగు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
ఇబ్రహీంపట్నం

"జననీ జన్మభూమిశ్చ, స్వర్గాదపి గరీయసి"- అన్న రాముని పలుకులు అక్షర సత్యాలు. భారతదేశం ధర్మనిష్ఠమైన ఋషులకు, యోగులకు, సాధకులకు పుట్టినిల్లు. ప్రపంచానికి వేదజ్ఞానాన్ని అందించిన పునీత. భక్తి, కర్మ, క్రియ, యోగసాధన ద్వారా ఆధ్యాత్మిక భావాలను అందించి, మనలోని అంతర్లీన శక్తులను ప్రేరేపించే జ్ఞానాన్ని అందించిన భూమాత. ధ్యానం, యోచన, సాధనలు సమాజాన్ని మార్పు చేస్తాయనే ఆలోచనని, విజ్ఞతను ఈ దేశంలో పుట్టిన మహానుభావులు తమ తర్వాతి తరాలకు అందిస్తూ వచ్చారు. వారు అందించిన ఈ మహత్తర ఫలాలే దేశవిదేశాల్లో ఖ్యాతిని సంపాదించి పెడుతున్నాయి.

ఇతిహాసమైన రామాయణం భారతదేశ ఆధ్యాత్మిక జీవనానికి, ఔన్నత్యానికి ప్రతీక. రామాయణ ఇతిహాసం - భారతీయ సనాతన ధర్మానికి, సంస్కృతికి నిదర్శనం. రామాయణం సనాతనమే అయినా ఎప్పటికీ నిత్య నూతనం. నాటి నుంచి నేటి తరాల దాకా ఎంతో మంది, ఎన్నో రకాలుగా, ఎన్నో కోణాల్లో రాస్తూనే ఉన్నా అదెప్పటికీ నిత్య నూతనమే. అది చెరగనీ, తరగని ప్రాభవాన్ని సంతరించుకుంటూనే ఉంది. అందుకే దేశ, విదేశీయుల్ని సైతం మంత్ర ముగ్ధులను కావిస్తోంది. ఈ కోవకు చెందిన రచయిత్రియే డీనా మెర్రియమ్. డీనామెర్రియమ్ అమెరికా దేశానికి చెందిన జ్యూయిష్ మహిళ. ఈమె Global Peace Initiative of women (GAPIW) సంస్థ వ్యవస్థాపకులు. 'సేక్రెడ్ లిటరేచర్'లో కొలంబియా విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ డిగ్రీ పొందారు. ఈవిడ 40 సంవత్సరాలకుపైగా పరమహంస యోగానందగారి భక్తురాలై, క్రియాయోగసాధన చేశారు. వేదాలను అభ్యసించారు. సీతారాముల భక్తురాలు. ధ్యానసమాధిలో ఉండగా సీతాదేవి స్వయంగా వచ్చి తనతో

Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

మాట్లాడింది అని డీనామెట్రియమ్ అన్నారు. ఆమె స్వయంగా పొందిన ధ్యానానుభవం ద్వారా 'The Untold Story of Sita' అనే పేరుతో ఆంగ్లంలో రామాయణాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని పిరమిడ్ ధ్యానవేత్త స్వర్ణలతగారు తెలుగులోనికి అనువదించారు. ఈ సీతాచరితంలో రాముడు 'నారాయణుడు', సీత 'నారాయణి'. వనవాసం, సీతాపహరణం, శ్రీరాముని వియోగం, అగ్నిప్రవేశం, అరణ్యవాసం మొదలైనవన్నీ ఆమెకు తెలియకుండా ఏదీ జరగలేదు. సీతారాముల ఉద్వేగాలు, స్వీయ ఆసక్తులపై ఆధారపడకుండా, సొంతం చేసుకోవాలనే ఆకాంక్ష లేకుండా, అందరి శ్రేయస్సుకోసం అత్యున్నతమైన, అరుదైన దివ్యప్రేమను మానవాళికి అందించిన ఆదర్శజంట వీరిది. అందుకే రచయిత్రి తన సీతాయణాన్ని సీతారాముల భక్తుల పాదపద్మాలకు అంకితం చేసింది.

సీతాయణంలో విదేహరాజు జనకుడు సహనం, త్యాగం, ఓర్పు, వివేకం, ఇతరులపట్ల కరుణ, ప్రేమ, వాత్సల్యం గల వ్యక్తి. నాగేటి చాలులో దొరికిన సీతాదేవి ప్రకృతి స్వరూపం. ఆమె ఉన్నచోట ప్రకృతి నర్తిస్తుంది. సాక్షాత్తు నారాయణి స్వీయ ఇచ్ఛ ద్వారా భౌతికరూపాన్ని ధరించింది. తండ్రి నుండి వచ్చిన గుణగణాలతో పాటు ఈమె అపూర్వ సౌందర్యవతి. వినయం, మర్యాద, తెలివితేటలు, సున్నిత హృదయం ఈమెకు పెట్టని ఆభరణాలు. వేదాంతం, వేదాలు నేర్చిన అద్వితీయ విదుషీమణి 'గార్గి' ఈమెకు గురువు.

చిన్ననాట సీత శివధనుస్సునెత్తడం ఈశ్వరేచ్ఛ. రాముని వివాహం కూడ ఈశ్వరేచ్ఛ ప్రకారం జరిగింది. వివాహానంతరం అయోధ్యకు వచ్చినప్పుడు తనతో వచ్చిన చెలికత్తెలకు "మిథిలకంటే జీవితం భిన్నంగా ఉంటుంది. అక్కడ సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. మనం వారి ఆచారాలు, నియమాలు అనుసరించాలి. ముందు మనం పరాయివాళ్ళం. కాలక్రమంలో అది మారుతుంది." అనే మాటలు సీతామాత యొక్క

Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

పరిపక్వ హృదయాన్ని తెలియచేస్తాయి. రాజకీయాలకు, దుష్ప్రచారాలకు, చెప్పుడు మాటలకు దూరంగా ఉండాలని సీతాదేవి చెప్పడం, ఆ మాటలు నేటికీ పాటించబడే ఆదర్శ జీవనసూత్రాలు.

ఎంత సంతోషంతో అయోధ్యలో పౌరాణికాళ్ళతో అడుగుపెట్టిందో, అంతే ఆనందంతో రామలక్ష్మణులతో అడవులకి వెళ్ళింది. ఆమె ఉద్దేశంలో బలహీనత శరీరానికి సంబంధించింది తప్పితే మనస్సుకి సంబంధించింది కాదు. వనవాసానికి ముందు లక్ష్మణుడు కూడ తమతో వస్తున్నాడు కాబట్టి, తన చెల్లి ఊర్మిళ గాఢమైన ధ్యానస్థితిలోకి వెళ్తుందనీ, ఆమెను చూసుకోవల్సిన బాధ్యత 'ఉష' అనే పరిచారికకు అప్పగించి, మిథిల నుండి వచ్చిన పరిచారికలకు జాగ్రత్తలను చెప్పడం వెనుక ఆమె పరిణత మనస్తత్వం వ్యక్తమౌతుంది.

సీతాయణంలో వంచన, సామర్థ్యత ఆయుధాలుగా ఉన్న శూర్పణఖ సీతారామలక్ష్మణుల వద్దకి ఆహారపదార్థాలతో వస్తే, వాటిని సాదరంగా తీసుకొని, దానిలోని ఆహారాన్ని ఒక చెట్టు వద్ద పారబోసి, తాను వండిన పదార్థాలతో ఆ పాత్రని నింపుతుంది సీత. ఈ వైనాన్ని కనిపెట్టిన శూర్పణఖ సీతని చంపబోగా లక్ష్మణుడు కత్తి విసరగా, అది ముఖానికి తగిలి ముక్కును కోస్తూ పోయింది. శూర్పణఖ వెళ్ళిన తర్వాత రాబోయే ఆపదను ముందే పసి గట్టిన ఋషితుల్యగా ఈ సందర్భంలో కనిపిస్తుంది. శూర్పణఖ తెచ్చిన ఆహారాన్ని తిని పక్షులు చనిపోగా సీత ఎంతో బాధ పడింది.

శూర్పణఖ ఉదంతం తర్వాత సీతాదేవి రామునితో రావణాసురుడు శివుని విల్లు అడగడానికి తన తండ్రి జనకుని దగ్గరకు వచ్చాడని చెప్తుంది. తండ్రి ప్రస్తావన వచ్చేసరికి సీత మనస్సంతా ఉల్లాసంతో, ప్రేమతో నిండటాన్ని గమనించిన రాముడు ఆమెను ప్రేమపూరిత నవ్వుతో చూస్తాడు. పుట్టినింటి మమకారాన్ని ప్రతి ఆడపిల్ల అనుభవిస్తుందనే భావన దీనిలో

Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

కన్పిస్తుంది. ప్రకృతి శక్తులకు, దేవతల పట్ల చూపించే కోపం, ఇచ్చిన వరాలను సరిగా ఉపయోగించకపోతే, మనిషి ఎంత గొప్పవాడైనా గర్వం చోటుచేసుకుంటే అలాంటి వారికి వినాశనం తప్పదు అని రావణాసురుడి గూర్చి పలుకుతుంది.

రావణుడి లంకకు చేరడం కూడం సీత ఇచ్ఛయే అని చెప్తూ "సీత వలలో పడింది అనుకున్నాడు. కానీ అసలు వలలో పడింది తానే ! ఆమె భూమి మీదకు వచ్చింది ఇందుకోసమే. భూమి పైన పెరుగుతున్న ప్రతికూల శక్తులను వదిలి భూమి మీద జీవరూపాలన్నిటికీ హాని చేస్తున్న ఆ శక్తులను తొలగించడమే తన కర్తవ్యం" అని ఆమెకు తెలుసు. మాత అందరి ప్రయోజనాల కోసం లంకలోకి ప్రవేశించడమే ఆమె చేసిన గొప్ప త్యాగం. లోకంలో మహారాజు ధైర్యసాహసాలు, విజయాలు మాట్లాడుతారు, కానీ, మహారాణి కష్టాలు వినడానికి సిద్ధంగా ఉండరు అని రచయిత్రి ఒక ఆడదాని సున్నిత హృదయాన్ని ఆవిష్కరించడం ఈ సందర్భంలో సమంజసంగా కన్పిస్తుంది.

లంకలో సీత దాహార్తి తీర్చుకోగా, దాని ఫలితంగా మాయా వలయంలో చిక్కుకొని ఎన్నో ప్రతికూల ఆలోచనలతో సతమతమైంది. చీకటి లోకంలో ప్రవేశించి రావణుడు వశం చేసుకున్న స్త్రీల ఆత్మలను చూసినట్లుగా అనుభవమైంది. అనసూయ, దేవహూతి మొదలైన తొమ్మిది మంది ఋషి కుమార్తెలను చూసినట్లుగా, వారంతా ఈమె త్యాగానికి, ప్రేమకు కృతజ్ఞతలు అర్పించినట్లుగా అన్పించింది. అనంతరం వైకుంఠ ద్వార పాలకుడు జయుడు కోపం, అహం, మోహం వల్ల బ్రహ్మమానసపుత్రులను నారాయణుడి దగ్గరికి వెళ్ళనివ్వకపోగా, శాపవశాన హిరణ్యకశిపుడిగా, రావణుడిగా జన్మించాడు. రాముడు వస్తేనే అతనికి భూమి నుండి విముక్తి కలుగుతుంది అనే స్ఫురణ సీతాదేవికి కలిగింది . పార్వతీ దేవిని ప్రార్థించి, రావణుని ప్రతికూల శక్తుల నుండి కాపాడమనగా ఆమె లంకలో నీరు గాని,

Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఆహార పదార్థాలు గాని ముట్టకు. అమరత్వపు పానీయమైన అమృతంతో జీవిస్తావు అని బదులు చెప్తుంది. పార్వతీదేవి తనయుడు గణేశుని శిరస్సు ఖండించబడినప్పుడు, లక్ష్మీదేవి పార్వతీదేవి బాధను తనదిగా భావించి, ఆమెతో పాటు వినాయకుని ఆత్మను అన్వేషిస్తూ సూక్ష్మలోకాలకు సైతం వెళ్ళి సహాయం చేసింది. ఈ విషయాన్ని చెప్తూ ఆనాటి సహాయానికి నేను ఈనాడు సహాయం చేస్తానని పార్వతీదేవి సీతాదేవికి మాట ఇచ్చింది. అంతే గాక మహాదేవుని అంశతో హనుమంతుడు వచ్చి సహాయం చేస్తాడని కూడ చెప్పింది. ఒక తెల్లని పక్షిగా మారి, సీతాదేవిని నిరంతరం కనిపెట్టుకుంటూ ఉన్నది.

ఒకనాడు సీతాదేవి ధ్యానస్థితిలో ఉండగా కర్దముని భార్య, మనువు కుమార్తె దేవహూతి కన్పిస్తుంది. ఈమె సాక్షాత్తు శ్రీమన్నారాయణ అవతారమైన కపిల మహర్షి తల్లి. ఈమె కుమార్తెల్లో ఒకరైన ఖ్యాతికి లక్ష్మీదేవి ఉన్నత సూక్ష్మలోకాల్లో ప్రవేశించే విధానం, వివేకాన్ని నేర్పింది. ఖ్యాతికి, భృగుమహర్షికి 'భార్గవి' అనే పేరుతో సాక్షాత్తు నారాయణి కుమార్తెగా జన్మించింది. ఈమె తండ్రి భృగుమహర్షికి భౌతికలోకంలో జీవులన్నింటి పైన నక్షత్ర ప్రభావం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవడంతో నిర్దేశకత్వం చూపింది. దీన్ని బట్టి భృగువు జ్యోతిషశాస్త్రాన్ని లోకానికి అందించాడు.

భృగుమహర్షికి 'ఉసన' అనే మరో భార్య ఉంది. ఈమె శుక్రాచార్యుని తల్లి. ఒకానొక సందర్భంలో దేవతల, రాక్షసుల విషయంలో నారాయణుడు వచ్చి 'ఉసన' మరణానికి కారకుడౌతాడు. భృగుమహర్షి భార్య మరణం తట్టుకోలేక "ఇది చేసిన వారెవరైనా సరే అతడు కూడ నాలాగే తనప్రియమైన వారి వియోగం అనుభవిస్తారని" శపించాడు. ఆ శాపవశాన సీతారాముల వియోగం సంభవించిందని దేవహూతి సీతకు వివరిస్తుంది. సూక్ష్మశరీరంతో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

సీతాదేవిని అయోధ్యకి తీసుకెళ్ళి, లంకలో ఉన్న సీతాదేవిని రక్షించమనే స్త్రీల ప్రార్థనలు చూపి, అవే ఆమెకు రక్షణ వలయంగా ఉన్నాయని చెప్తుంది.

మండోదరికి దుస్స్వప్నాలు కన్పించగా, ఆమె ధ్యాన సాధన చేస్తున్న సీత దగ్గరకి వచ్చింది. అప్పుడు సీత ఆమెకు గత జన్మ గురించి చెప్తూ - "అతి లోక సౌందర్యవతి ఐన ఆమెకు వరుడెవరు దొరకలేదు. మరణ శయ్యపై ఉన్నప్పుడు మరు జన్మలో భర్తను పొంద గలిగితే తన సర్వస్వం త్యాగం చేస్తాను" అనుకుంది. ఆమూలంగానే రావణాసురుడి భార్యగా మొదట భయానికి లోనైనా ఆ తర్వాత అతని పట్ల ప్రేమ, ఆరాధన పెంచుకుంది. దీని గురించి సీతాదేవి మాట్లాడుతూ "భర్త పట్ల ఆరాధన పెంచుకోవడంలో విజయం సాధించావు గాని, స్త్రీగా నీ హుందాతనాన్ని పోగొట్టుకున్నావు. నీ భర్త కోసం ధర్మాన్నే త్యాగం చేశావు. అధికారదాహం, క్రోధం, ద్వేషం మొదలైనవన్నీ చూస్తూ భరిస్తున్నావు కాని, తప్పు చేసినా అడ్డగించడం లేదు. మౌనం కొన్ని సందర్భాల్లో విపరీత పరిణామాలకు దారితీస్తుంది. ఇక జరగబోయే వాటికి సిద్ధంగా ఉండు, పార్వతీదేవి పై దృష్టి నిలుపు అంటూ హెచ్చరించింది. మండోదరి సీతను రావణుడు నిన్ను హింసించాడు, భయపెట్టాడు, మాయా ప్రయోగాలు చేశాడు. దీనిపై నీకు కోపం లేదా ? అని ప్రశ్నించగా సీత దానికి సమాధానమిస్తూ- "కోపం, ద్వేషం అనేవి బలహీన మనస్సు ఉన్నవారు ప్రదర్శించేవి. ఈ హానికారక ఉద్వేగాలు ప్రదర్శిస్తే అది నాపైన రావణుని విజయం అవుతుంది" అని ధీరత్వంతో ఆమెను సమాధాన పరిచి పంపిస్తుంది.

హనుమంతుడు లంకలో ప్రవేశించినప్పుడు ఇతరులకు దుస్సాధ్యమైన లంకలో ప్రవేశించినందున అతనిలో మహాదేవుని ప్రత్యక్షీకరణను గుర్తించి "పుత్రా" అని సంభోదిస్తుంది. సీతాదేవి అతనితో "పుత్రా! నీ కరుణ శత్రు దుర్భేద్యం, నువ్వు ప్రపంచపు

Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

హృదయానివి. రావణునితో మాట్లాడి అతను తన వాస్తవ ప్రకృతిని జాగృతీకరించుకునేలా చూడు" అని చెప్పింది. హనుమంతుడు దానికి "నేను ప్రయత్నిస్తాను. అయితే అతడు తన కోపాన్ని అణచుకోకపోయినా, అణచుకోవడానికి తిరస్కరించినా అతనికి, లంకకు వినాశనం ప్రారంభమౌతుంది" అని చెప్పాడు. హనుమంతుడు కావాలని బందీగా చిక్కినప్పుడు ఇంద్రజిత్తు వచ్చి అతని అంగవస్త్రానికి నిప్పు అంటిస్తాడు. అగ్నిదేవుడు హనుమ కోరిక పైనే అంగవస్త్రానికి అంటుకుంటాడు. లంకాదహనం తర్వాత హనుమంతునికి అంటిన మంట ఆరి పోతుంది. సీతాదేవి ఇంద్రజిత్తు మరణం తథ్యం అని ఈ సంఘటన తో భావిస్తుంది.

రావణుడు మిథిలలో ఘోర కలి సంభవించినట్లుగా జనకుడు - సునయన మరణశయ్యపై ఉన్నట్లుగా మాయను సృష్టించి సీత మనో అలజడికి కారణభూతుడౌతాడు. ఆ సమయంలో అనసూయామాత సూక్ష్మశరీరంతో సీతాదేవి వద్దకు వచ్చి రావణుని మాయను తిప్పికొట్టేందుకు తన శక్తిని కొంత సీతాదేవికి ధార పోస్తుంది. అనసూయా మాత చెప్పిన విధంగా సీతాదేవి రావణుడు నిద్రిస్తున్నప్పుడు అతని స్వప్నలోకంలోకి అడుగిడి, అతడు అపహరించిన దేవతాస్త్రీల రూపాలు ధరించి అతన్ని మానసిక క్షోభకి గురిచేస్తుంది. అతడు నిద్రకు దూరమై నిస్సత్తువగా మారుతాడు. సీతాదేవిని ఉద్దేశించి "నువ్వు నా లోకంలో చిక్కుకు పోయావని" అంటాడు. దానికి ఆమె నీ శక్తివంతమైన మాయలను అంతం చేయడం నా విధి కాదు, రాముడిది. నీశక్తి వల్ల నేనిక్కడకు రాలేదు. నా ఇచ్ఛ ప్రకారమే వచ్చాను. నిన్ను నీ మాయలో నుండి విడుదల చేయడానికి రాముడికి తోడ్పడడానికి వచ్చాను అని చెప్తుంది. ఒకానొక సందర్భంలో సీతాదేవికి హాని చేయడానికి రావణుడు సంకల్పించగానే లోపాముద్ర వచ్చి రక్షణగా నిలుస్తుంది. పార్వతీదేవే కాక ఆనాటి ఋషి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in
Cover Page
DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

పత్నులు, వేద వేదాంగవేత్తలంతా సూక్ష్మశరీరాలతో సీతాదేవికి అదృశ్య సైనికులుగా ఉన్నారు.

యుద్ధ సమయంలో రాముడు తీవ్రంగా గాయపడి పడుకున్నట్టు మాయ కల్పించగా సీతాదేవి రావణుడితో "నువ్వు గొప్ప సామర్థ్యంతో జన్మించావు. దాంతో మానవాళికి ఎంతో మేలు చేయగలిగి ఉండేవాడివి. కానీ, సంవత్సరాల తరబడి చేసిన నీ తపస్సు, సంపాదించిన పాండిత్యం, నువ్వు పొందిన వరాలన్నీ మాయా విద్యలకోసం, వంచన కోసం ఉపయోగిస్తున్నావు. నిజానికి మాయలో చిక్కింది నీవే" అని ధైర్యంగా చెప్పింది.

లక్ష్మణుడు యుద్ధంలో గాయపడగా సూక్ష్మశరీరంతో అతడి దగ్గరికి వెళ్ళింది. అతడి ప్రాణాలు తీసుకెళ్ళడానికి యముడు వెళ్ళగా అతన్ని వారించింది. దానికి యముడు ప్రతి చర్యకు ఒక ప్రతిచర్య ఉంటుంది. ఏమీ భయపెట్టని ఒక స్త్రీరూపాన్ని పాడు చేసినందుకు లక్ష్మణుడి కర్మ వల్ల అతడి ప్రాణాలు తీసుకుపోతున్నాని చెప్తే, సీతాదేవి అంగీకరించక, అది తన వల్ల జరిగిందని చెప్తుంది. ఇద్దరి మధ్య కొంత సంవాదం జరిగాక, యముడు చివరకి తన జీవితంలో కొన్ని సంవత్సరాలు తీసుకొని అతని జీవితాన్ని పొడిగిస్తానని చెప్పగా సీతాదేవి వెంటనే అంగీకరించి లక్ష్మణుడి ప్రాణాలు కాపాడుతుంది. ఈ యమధర్మరాజుతో చేసిన సంభాషణ హనుమంతుడికి తప్ప ఇతరులెవ్వరికీ తెలియదు. ఒక తల్లి బిడ్డకు ఏం చేస్తుందో అదే లక్ష్మణుడి పట్ల సీతాదేవి చేసింది.

అయోధ్యలో సీత గర్భం దాల్చిన తర్వాత తన పిల్లలని అరణ్యంలో స్వేచ్ఛగా జంతువులను, మొక్కలను తమ కుటుంబంలో భాగంగా అనుకునేట్టు పెంచాలని సంకల్పించుకుంది. తన పిల్లల బాధ్యత తన చేతుల్లోకే తీసుకొని, తాను అందించే విలువలు భవిష్యత్తు తరాలకి అందచేసి, వినాశకర యుద్ధ ఫలితంగా ఎంతో అస్థిరంగా ఉన్న భూమిపై

Cover Page

DOI: http://ijmer.in.doi./2024/13.4.20.5

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2024); IC VALUE:5.16; ISI VALUE:2.286
UGC Approved (2017), Peer Reviewed and Refereed Journal
Volume:13, Issue:4(1), April: 2024
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2024 : Date of Publication:30th April 2024
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Online Copy of Article Publication Available : www.ijmer.in

మార్పులు తెచ్చి సహాయం చేయాలని సంకల్పించి రాముని అనుమతితో, లక్ష్మణుడు సహాయం చేయగా అరణ్యవాసానికి బయలుదేరింది. ఈ అరణ్యవాసంలో సీతాదేవి రాముని అక్క, ఋష్యశృంగ మహర్షి భార్య శాంతని కలుస్తుంది. సీతాదేవి ఆమెతో "నీలాగే నా పిల్లలకి కూడ వినయం, మర్యాద, సేవ, ప్రకృతి ప్రేమ, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనే సామర్థ్యం, ఆధ్యాత్మికజ్ఞానాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతోనే అరణ్యవాసానికి వచ్చాను" అంటుంది. అధికార కట్టుబాట్లతో కూడుకోకుండా స్వేచ్ఛగా పిల్లలు ఎదగాలనే ఆకాంక్ష సీతలో కన్పిస్తుంది. అరణ్యవాసం కూడ సీతాదేవి తన ఇష్టానుసారమే తన పిల్లలతో చేసింది.

ఇలా సీతాయణంలో సీతాదేవి మానవాళి పరిణామపు తొలిమెట్టుగా, విశ్వాన్ని రక్షించి పురోగమించే దివ్య చైతన్య కోణంగా, మిథిలలో నేర్చుకున్న జ్ఞాన,వివేక విచక్షణలను, నాగరికతా వికాసాన్ని అయోధ్యలో నెలకొల్పి, నిర్దేశకత్వం చూపే సుదూర దృష్టి సూచికగా, పరిణత మనస్తత్వంగల ధ్యానశీలిగా, స్త్రీ-పురుషులు ఆత్మసంధానంతో సమానంగా, సగ భాగమై ఆదర్శవంతంగా నిలిచే జంట సీతారాములది.